విసర్జక వ్యవస్థ

1. శరీరంలో జీవక్రియ వల్ల ఏర్పడ్డ వ్యర్థ పదార్థాలను, బయటకు తొలగించడాన్నేమంటారు?

జ. విసర్జనం

2. విసర్జన క్రియ ప్రధాన లక్ష్యం?

జ. శరీరంలో అయానుల తులస్థితిని కాపాడడం

3. విసర్జన క్రియ ద్వితీయ లక్ష్యం?

జ. నత్రజని వ్యర్థ పదార్థాల విసర్జన

4. జంతువులు అమైనో ఆమ్లాలను అదఃకరణం చేస్తే ఏర్పడేవి?

జ. అమ్మోనియా, యూరియా, యూరికామ్లాలు

5. అమ్మోనియాను విసర్జించే జంతువుకు ఉదాహరణ?

జ. పీతలు

6. యూరియాను విసర్జించే జంతువులు?

జ. కప్పలు, మానవులు

7. యూరిక్ ఆమ్లాన్ని విసర్జించే జంతువులు?

జ. సరీసృపాలు, పక్షులు

8. విసర్జక అవయవాలు లేని జంతువులు?

జ. ప్రోటోజోవాలు, సీలెంటరేటా, ఇకైనోడర్మ్‌లు

9. ప్రోటోజోవాలో విసర్జనం దేని ద్వారా జరుగుతుంది?

జ. వ్యాపనం

10. వ్యాపనం ద్వారా విసర్జనం జరిపే జీవులు?

జ. ప్రోటోజోవాలు, స్పంజికాలు, సీలెంటరేటలు, ఎకైనోడర్మ్‌లు

11. బహుకణజీవుల్లో విసర్జక వ్యవస్థ నిర్మాణ, క్రియాత్మక పరిమాణాలు?

జ. విసర్జన నాళికలు(నెఫ్రాన్)

12. ప్లనేరియాలో విసర్జక అవయవాలు?

జ. జ్వాలా కణాలు

13. వానపాము, జలగల్లో విసర్జన అవయవాలు?

జ. వృక్కాలు లేదా నెఫ్రీడియాలు

14. నెఫ్రీడియం దేని ద్వారా బయటకు తెరచుకుంటుంది?

జ. వృక్క రంధ్రం

15. ఆర్థ్రోపొడాలో విసర్జక అవయవాలు?

జ. మాల్ఫీజియన్ నాళికలు

16. మొలస్కాలో విసర్జనం దేని ద్వారా జరుగుతుంది?

జ. మూత్రపిండాలు

17. ఏ జీవుల్లో వృక్కాలు గుంపులుగా చేరి మూత్రపిండాన్ని ఏర్పరుస్తాయి?

జ. మొలస్కా జీవుల్లో

18. విసర్జక అవయవాలుగా మాల్ఫీజియన్ నాళికలను కలిగిన జంతువులు?

జ. బొద్దింక, తేలు, సాలీడు

19. జీవిత కాలమంతా విసర్జనం చేయని కీటకాలు?

జ. సిల్వర్ ఫిష్

20. మొలస్కా జీవుల్లో మూత్రపిండం దేనిలోకి తెరచుకుంటుంది?

జ. హృదయావరణ కుహరంలోకి

21. మానవుడి విసర్జక వ్యవస్థలో భాగాలు?

జ. ఓ జత మూత్రపిండాలు, ఓ జత మూత్రనాళాలు, ఒక మూత్రకోశం

22. మానవుడిలో నత్రజని సంబంధిత వ్యర్థ పదార్థం?

జ. యూరియా

23. వెన్నెముకకు ఇరువైపులా, పృష్ఠ శరీర కుడ్యానికి అంటిపెట్టుకుని ఉండే విసర్జక అవయం?

జ. మూత్రపిండం

24. మూత్రపిండం లోపలి అంచు మధ్యలో ఉండే నొక్కును ఏమంటారు?

జ. నాభి

25. హృదయం నుంచి మూత్రపిండానికి రక్తాన్ని తీసుకువచ్చే రక్తనాళం?

జ. వృక్క ధమని

26. వృక్క ధమని దేని ద్వారా మూత్రపిండంలోకి తెరచుకుంటుంది?

జ. నాభి

27. మూత్రపిండం నుంచి రక్తాన్ని హృదయానికి తీసుకెళ్లే రక్తనాళం?

జ. వృక్కసిర

28. మూత్రనాళం పూర్వాంతాన్ని ఏమంటారు?

జ. వృక్క ద్రోణి

29. ప్రతి మూత్రపిండం నుంచి బయలుదేరిన మూత్రనాళం దేనిలోకి తెరచుకుంటుంది?

జ. మూత్రకోశంలోకి

30. మూత్రం మూత్రకోశం నుంచి దేని ద్వారా బయటకు వెళ్తుంది?

జ. ప్రసేకం ద్వారా

31. ప్రతి మూత్రపిండం మీద ఉండే వినాళ గ్రంధి?

జ. అధివృక్క గ్రంధి

32. మూత్రపిండం నిలువుకోతలో, గాఢమైన ఎరుపు రంగులో ఉండే బయటి భాగాన్ని ఏమంటారు?

జ. వల్కలం

33. లేత ఎరుపు రంగులో ఉండే లోపలి భాగాన్ని ఏమంటారు?

జ. దవ్వ

34. దవ్వలో ఉండే సూచి స్థంబాల సంఖ్య?

జ. 9–12

35. దవ్వలో బోర్లించిన సూచి స్తంబాల లాంటి నిర్మాణాలనేమంటారు?

జ. కేలిసెస్

36. మూత్రపిండం క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణాలు?

జ. మూత్రనాళికలు

37. మూత్రనాళికలోని భాగాలు?

జ. భౌమన గుళిక, నాళికాభాగం

38. మానవుని మూత్రపిండంలో మూత్రనాళికల సంఖ్య?

జ. 2,00,000

39. భౌమన్ గుళికలో అనేక రక్తకేశనాళికలు వలలా ఏర్పడడాన్ని ఏమంటారు?

జ. రక్తకేశనాళికా గుచ్ఛం

40. ఒక్కో ధమనిక భౌమన్ గుళికలోకి ప్రవేశించేటపుడు దాన్నేమంటారు?

జ. అభివాహి ధమని

41. ధమనిక భౌమన్ గుళిక నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆ రక్తనాళాన్నేమంటారు?

జ. అపవాహి ధమని

42. మూత్రనాళికలోని భాగాలు?

జ. 1) సమీప సంవళిత నాళిక 2)హెన్లీ శిక్యము 3) దూరాగ్ర సంవలిత నాళిక

43. సంగ్రహణ నాళంలోకి తెరచుకొనే మూత్రనాళికా భాగం?

జ. దూరాగ్ర సంవళిత నాళికలు

44. మూత్రం ఎక్కడ ఏర్పడుతుంది?

జ. భౌమన్ గుళికలో

45. రక్తకేశనాళికల కుడ్యాల రంధ్రాల ద్వారా రక్తకణాలు, ప్రొటీన్‌లు వడబోయవు. దీనినేమంటారు?

జ. సూక్ష్మ గాలనం

46. మూత్ర పిండంలో నిమిషానికి ఎంత మూత్రం తయారవుతుంది?

జ. 120 మి.లీ.

47. మూత్ర పిండంలో ఓ రోజులో ఎంత మూత్రం ఏర్పడుతుంది?

జ. 175 లీటర్లు

48. మూత్రంలో ఎంతభాగం విసర్జితమవుతుంది?

జ. 1 లేదా 2 లీటర్లు

49. నాళ భాగంలో అనేక పదార్థాలను పునఃశోషణం చేసి తిరిగి వాటిని రక్తంలోకి చేరవేసే కణాలు?

జ. ఉపకళా కణాలు

50. కృత్రిమంగా రక్తం నుంచి మలినాలను వేరు చేసే యంత్రాన్ని ఏమంటారు?

జ. డయాలసిస్ యంత్రం

51. మూత్రనాళిక రెండు పొరల కప్పును ఏమంటారు?

జ. భౌమన్ గుళిక

52. రక్తకేశనాళికా గుచ్ఛాన్ని ఏర్పరచే ధమని?

జ. భౌమన్ గుళికలోని అపవాహి ధమని

53. డయాలసిస్ యంత్రంలోకి రక్తాన్ని ఏ రక్తనాళం ద్వారా పంపిస్తారు?

జ. ధమని